




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 1 జూన్ 2025


## ప్రజా ప్రభుత్వంలో

# వ్యవసాయనికి పెద్ద పీట




- ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద వారికి అందాలి
- రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ
- కలెక్టర్లు వెళ్ల రైతులు కలుస్తున్నారు
- ఎరువుల కొరత లేదు
- ౯౫ శాతం ధాన్యం సేకరణ పూర్తి

మిగతా 8లో




- ప్రజల జీవన విధానం లో మార్పు ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- భూ భారతి చట్టం పేదల చుట్టం
- రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

: మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి కలెక్టర్

- జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జూన్-౦౨ ఉదయం-౦౯.30 పతాక ఆవిష్కరణ చేయాలి.
- అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి.
- ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను ఏర్పాటు చేయాలి.
- తెలంగాణ అవతరణ దినోత్సవానికి ప్రజా ప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లులిజిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు., జూన్ 2 జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు.తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉదయం -10.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో భాగంగా.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, , వివిధ శాఖల తరపున శ క టాల్ లు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాలు)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా కలిసి తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో



నిర్వహించాలని స్పష్టం చేశారు.జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జూన్-02 ఉదయం-09.30 పతాక ఆవిష్కరణ గావించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు.అగ్నిమాపక ఇంజన్ లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, సూచించారు.పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.అదే విధంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, బ్యాంకు లింకేజ్ కింద అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా, మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు.

## శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి : పోలీస్ కమీషనర్ అనురాధ

- ఎలాంటి సమస్యలకైనా అండగా ఉంటాం
- పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు
- ఉద్యోగ విరమణ వృత్తికే....వ్యక్తిత్వానికి కాదు
- పదవీ విరమణ చేసిన... పోలీస్ అధికారుల సేవలు మరువలేనివి
- అంకిత భావంతో పని చేసి మన్ననలను పొందారు



మిగతా 5లో

# ధూమపానానికి దూరంగా ఉందాం మన ఆరోగ్యానికి మనము కాపాడుకుందాం

సంగారెడ్డి మేజర్ న్యూస్.... ప్రపంచ ధూమపానం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇందిర నగర్ నందు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ....** ప్రపంచ వ్యాప్తంగా ఏటా సుమారు కోటి మంది పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. భారత దేశంలో కూడా ఇటువంటి మరణాలు అధికంగానే ఉన్నాయని తెలిపింది.నిజానికి పొగతాగడం అంటే జీవితానికి పొగ పెట్టుకోవమే. ఎలా అంటే పొగాకుతో నేడు ఎన్నో అనారోగ్యాలుసంభవిస్తున్నాయి. సిగరెట్ తాగడం వల్ల గుండె, ఊపిరతిత్తులకు సంబంధించిన వ్యాధులతో పాటు క్యాన్సర్, డయాబెటిస్, ఆస్టియోపొరోసిస్ వంటి వ్యాధులు వస్తున్నాయి. ఆస్తమా రావడానికి సిగరెట్ తాగడం కూడా ఓ కారణమే. దీంతో పాటు పొగాకుతో కూడిన గుట్కా కూడా మనిషికి ప్రాణాంతకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పొగాకు మూలంగా సంభవించే వ్యాధులపట్ల చైతన్యం కలిగిం చేందుకు ప్రతి ఏటా మే 31న వరల్డ్ నో టొబాకో డే'ను నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరం ము దీము మెరిసే ఉత్పత్తులు చీకటి ఉద్దేశాలు డివిఆర్ తేజ్ కార్తీక్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ కమ్ సెక్రటరీ సంగారెడ్డి మాట్లాడుతూ....



ఈరోజు ప్రజలకు పొగ త్రాగడం వలన వచ్చే అనారోగ్యము గురించి తెలియజెప్పడమే ముఖ్య ఉద్దేశము .సమాజములో స్వచ్ఛంద సంస్థలు , ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు , అన్ని పాఠశాలలు , ఆ రోజు స్వచ్ఛందముగా ర్యాలీలు , సభలు , సమావేశాలు జరిపి ధూమపానము వలన జరిగే నస్టాలను ప్రజలకు తెలియజేయాలి . ధూమపానం చేయడం నేడు ఫ్యాషన్ అయిపోయింది. ఎవరింట్లోనైతే పెద్దలు ధూమపానం చేస్తుంటారో ఆ ఇంట్లోని పిల్లల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది. ధూమపానం చేసేవారికన్నా ఆ వ్యక్తి చుట్టుపక్కలనున్న వ్యక్తి ఆరోగ్యంపై పొగ ప్రభావం అధికంగా ఉంటుంది.ధూమపానము రక రకాలుగా ప్రజలలోకి చొచ్చుకుపోయినది. సిగార్, ముక్కుపొడుము, -తంబాకు ,కారా కిల్లీగాను ,చుట్టలు బీడీల రూపంలో దీనిని సేవిస్తున్నారు .ఇన్ని రకాలుగా పొగాకు లభించడం తో బాటు " ఖైనీలు , గుట్కాలు , పాన్పరాగ్ , " మున్నగు రాకకాల పేర్ల తో పొగాకు ఉత్పత్తులు లభిస్తున్నాయి . గ్రామీణ ప్రాంతంలో వీటి వినియోగం ఎక్కువగా ఉంటున్నాయిగుండెజబ్బులకు, రక్తం గడ్డకట్టి వచ్చే పక్షవాతం వంటి వ్యాధులకు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారణమయ్యే ధూమపానమును పూర్తిస్థాయిలో అరికట్టాల్సిన అవసరం ఉన్నది .ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు సిగరెట్, బీడీ వంటి పొగాకు పదార్థాల ప్యాకెట్లపై తేలు బొమ్మ, కాన్సర్ లేదా కాన్సర్ రోగి బొమ్మను ముద్రించాలని ప్రకటించడం హర్షదాయకము.మన దేశంలో మహిళలతో పోల్చుకుంటే పురుషులలో పొగ తాగే అలవాటు ఎక్కువగా ఉంది. పొగ తాగేవారుతో పాటు,పొగను పీల్చేవారికి కూడా నష్టం జరుగుతుంది.అందుకే ప్రభుత్వం బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం పై ఆంక్షలు విధించింది.పొగాకు వినియోగానికి ఎంత దూరంగాఉంటే అంత మంచిదని వైద్య నిపుణుల సలహా.వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 1988 నుంచి ఏటా పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది.ఈ సంవత్సరం, 2025, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క థీమ్ " అప్పీల్‌ను






అన్‌మాస్కింగ్: పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను బహిర్గతం చేయడం ". ఈ థీమ్ పొగాకు మరియు నికోటిన్ పరిశ్రమలు తమ అసురక్షిత ఉత్పత్తులను ఆకర్షణీయంగా మార్చడానికి ఉపయోగించే తప్పుదారి పట్టించే పద్ధతులను బహిర్గతం చేయడం మరియు సవాలు చేయడంపై దృష్టి పెడుతుంది.కరోనా మహమ్మారి ప్రభావం వల్ల పొగ రాయళ్ళు మరింత ఇబ్బంది పడ్డారు.సిగరెట్ ముట్టించిన మరుక్షణం నుంచే గుండె వేగం అదుపు తప్పుతుంది. పది నిమిషాల పాటు అదే పనిగా సిగరేట్ తాగితే గుండె వేగం 30 శాతానికి పైగా పెరుగుతుంది. అంటే అవసరానికి మించి గుండె కొట్టుకుంటుందన్న మాట. సిగరెట్ తాగడం వల్ల రక్తం చిక్కబడుతుంది. దీంతో రక్తప్రవాహం సాఫీగా జరగక రక్తనాళాల మధ్య రక్తపు గడ్డలు ఏర్పడి గుండెకు రక్తం అందకపోవచ్చు. ఏ భాగానికి రక్తం అందకపోయినా ఆక్సిజన్, పోషకాలు అందక ఆ భాగం చచ్చుబడిపోయే ప్రమాదం ఉంది. ఇదే పరిణామం గుండెకు రక్తం సరఫరా చేసే కరోనరీ ఆర్టరీలో జరిగితే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది.పొగ తాగేవారి కంటే పీల్చేవారు తీవ్ర అనారోగ్యా ల బారినపడే అవకాశం ఉందని నిపుణులు చెబు తున్నారు.ఒక సిగరెట్ తాగితే 43 రకాల విష వాయువులువెలువడుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.పొగతాగుట హానికరం అన్న సంగతి వైద్యులు ఏనాటి నుంచో చెబుతూనే ఉన్నా.. సరదాగా యువత చేసుకుంటున్న అలవాటే వ్యసనంగా మారి క్రమంగా ప్రాణాలనే హరిస్తోంది.పొగాకు, గుట్కా, ఖైని తినడం ప్రాణాంతకం మరియు వాటిని తిన్న తర్వాత బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తుంది. కరోనా తర్వాత ఊపిరి తిత్తుల సమస్యలతో బాధపడే వారు ఎక్కవయ్యరు. పొగ త్రాగటం మానవేయడం అనేది కొంచెం కష్టమే గానీ,అసాధ్యం మాత్రం కాదు.అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో కూడా సిగరెట్ వంటివి త్రాగ కూడదు. ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించాలి.

పొగ తాగి వారి కంటే వదిలిన పొగ పిలిచిన వారికి ప్రమాదం ఎక్కువ ఇందుకు అనుగుణంగా ప్రజల్లో చైతన్యం రావాలి మన ఆరోగ్యం మన చేతిలో ఉంది ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి దేవి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, డివిఆర్ తేజ్ కార్తీక్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ కమ్ సెక్రటరీ సంగారెడ్డి డాక్టర్ మహేందర్ రెడ్డి ప్రోగ్రాం అధికారి ఎన్ సి డి, డాక్టర్ శశాంక్ దేశ్పాండే, డాక్టర్ శశికర్, డాక్టర్ వరలక్ష్మి, విష్ణువర్ధన్ రెడ్డి, ఇంద్రనగర్, మార్ఫ్బ నగర్ ఆరోగ్య సిబ్బంది, ఎన్జీవో సిబ్బంది, తార కళాశాల విద్యార్థి విద్యార్థులు వివిధ ప్రజా ప్రతినిధి పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్ర



కొండాపూర్ మేజర్ న్యూస్: అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి వేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ నేతలు అన్నారు.శనివారం కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీని నిర్వహించారు . ఈ ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు యూత్ కాంగ్రెస్ నాయకులు,రామచందర్, నవీన్, రమేష్, గురుస్వామి పార్టీ కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

# భవాని మాత సేవాలాల్ మహారాజ్

## - మందిర్ ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న

### : డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గం మండలంలోని స్కూల్ తండా పెద్దలు ఆహ్వానం మెరకు భవాని మాత సేవలాల్ మహారాజ్ మందిర ద్వితీయ వార్షికోత్సవం లో శనివారం పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి వారికి వారి కుటుంబ సభ్యులకు తండావాసులకు మందిర్ ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి వారికీ తండా పెద్దలు శాలువా పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వారి వెంట సంగ్రామ్ కిషన్ నాయక్ రాథోడ్ గోవింద్ రాథోడ్ రాజు రాథోడ్ శ్రీకాంత్ రెడ్డి బి.రాజు మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బువ్వ బండితో పేదల ఆకలి తీర్చడం అభినందనీయం: నీలం మధు ముదిరాజ్

**- తెల్లాపూర్ మున్సిపాలిటీ లో కొల్లూరు సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహణ - శనివారం కొల్లూరు అమృత**

**- సత్తయ్య దంపతుల వివాహ వార్షికోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి అభినందించిన నీలం..**

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు భరత్ తల్లి తండ్రులు శ్రీమతి అమృత - సత్తయ్య వివాహ వార్షికోత్సవ వేడుకలకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తయ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేండ్లుగా బువ్వ బండి తో పేద ప్రజల కడుపు నింపుతున్న కొల్లూరు భరత్ ను అభినందించారు. బహుజనులు, పేదల కోసం కొల్లూరు సత్తయ్య అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వారి హక్కుల కోసం కృషి చేశారని కొనియాడారు. తండ్రి చూపిన బాటలో పయనిస్తున్న ఆయన



తనయుడు భరత్ పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ లోనే ఎక్కడ లేని విధంగా గద్దర్ విగ్రహాన్ని తెల్లాపూర్ లో స్థాపించడమే కాకుండా స్మారక పార్క్ ను అభివృద్ధి చేయడానికి కృషి చేయడం అభినందించాల్సిన విషయమన్నారు. పేదల



ఆకలి తీర్చుతూ వారికి అండగా నిలబడుతున్న సత్తయ్య దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెల్లపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నాయికోటి కృష్ణ,వడ్డే నరసింహ,పాండు, మధుసూదన్, కిట్టు,భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది గొప్ప పార్టీ సీపీఐ మాత్రమే

**-సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్**

**- చేర్యాలలో ఘనంగా సీపీఐ మండల 13వ మహాసభ**



చేర్యాల : పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది గొప్ప పార్టీ సీపీఐ మాత్రమేనని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. చేర్యాల పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేర్యాల మండల 13వ మహాసభలు చేర్యాల పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని హనుమాన్ టెంపుల్ నుండి సిపిఐ పార్టీ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ర్యాలీగా బయలుదేరి షాదిఖాన ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు సిపిఐ మండల నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి, అరిగే కావ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాటి భారత స్వతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో ముఖ్యపాత్ర వహించి పేదోడి నమ్మకాన్ని, పేదోడి ధైర్యానికి నిలువెత్తు రూపకంగా సిపిఐ పార్టీ ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ పూర్వవైభవం తెచ్చే విధంగా అందరూ కష్టపడాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక ప్రజా సమస్యలపై, రాజకీయ నాయకులు చేసిన అవినీతి పనులపై, సామాన్య ప్రజల త్రాగు, సాగు, ప్రజాసంక్షేమ పథకాల పంపకాల విషయంలో పేదవారికి ఇండ్ల పట్టాల పంపిణీ, డబల్ బెడ్ రూమ్, కొత్త పెన్షన్లు ఇలా అనేక విషయాల్లో అధికారులతో, నాయకులతో కొట్లాడి పేద ప్రజలకు మేలు చేశామన్నారు. సిపిఐ పార్టీ సాయుధ రైతాంగ పోరాటంతోపాటు ఎంతోమంది పీడిత వర్గాల, బడుగు బలహీన వర్గాల తరపున పోరాటాలు ఈ దేశంలో, రాష్ట్రంలో ఏ పార్టీలు చేయలేదన్నారు. పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది ఒక్క సిపిఐ పార్టీ మాత్రమే అని సూర్యచంద్రులు ఉన్నంతవరకు సిపిఐ పార్టీ పేదవారి గుండెల్లో పదిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, పొన్నబోయిన మమత, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్మోహన్, వలబోజు నరసింహాచారి,జెర్రిపోతుల జనార్ధన్, రామగళ్ల నరేష్,అరిగే కావ్య, నంగి కనకయ్య, ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, పోషబోయిన పరమ శేఖర్, పొన్నబోయిన శ్రీనివాస్, కర్రె అంజనేయులు, సత్తాల మహేష్, పొన్నబోయిన మహేందర్, బూరుగు సత్తయ్య, బండారి సిద్దయ్య, కడుదూరి పుల్లారెడ్డి, ఇర్రి బాల్ రెడ్డి, మనేపల్లి కిష్టయ్య, ఇమ్మడి శ్రీనివాస్, నంగి సత్తయ్య, బంగారు ప్రేమ్ కుమార్, బూర సీతారామయ్య, నంగి అనిల్, చుంచు అశోక్, శెట్టి శ్రీకాంత్, గూడెపు సంతోష, గజ్జల సురేందర్, ఎండి యాసీన్, బస్వరాజు నర్సయ్య, చిగుళ్ల నాగరాజు, ఎనుముల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల జోలికి వస్తే ఖబడ్దార్ : సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య

**- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సుదర్శన్ - బాధితులకు అండగా కాంగ్రెస్, సిపిఎం పార్టీలు**

**- జర్నలిస్టులు నిర్భయంగా అవినీతిని వెలికి తీయాలి - పత్రికా స్వేచ్ఛను కాపాడాలి - అగ్రకుల అహంకారంతో వేధింపులు - వాస్తవాలను రాస్తే బెదిరింపులా - మహిళలపై అసభ్యపదజాలం - కలానికి సంకెళ్లు వేస్తే సహించేది లేదు**

మిరుదొడ్డి, మేజర్ న్యూస్: వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టులకు నోటీసులా అంటూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుదర్శన్ భూకబ్జాదారుడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోట అంజిరెడ్డి పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.మండల కేంద్రంలో శనివారం రోజున బాధితుల పక్షాన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల



కేంద్రంలోని బిసి కాలనీ లో సుమారు 35 సంవత్సరాల క్రితం మండల కేంద్రానికి చెందిన తోట అంజిరెడ్డి తండ్రి ఆగిరెడ్డి దగ్గర ఇండ్ల నిర్మాణం కోసం 758 సర్వే నంబర్ లో స్థలాన్ని కొనుగోలు చేశారని అన్నారు. కొనుగోలు చేసిన జాగలో కొందరు ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నట్లు తెలిపారు.ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నారని అన్నారు.ఈ క్రమంలో స్థలం పై కన్నేసిన అంజిరెడ్డి ఇండ్ల నిర్మాణం కోసం భూమి అమ్మడం జరిగింది.కానీ



ఇంటి లోకి రావడం పోవడం కోసం త్రోవ జాగ అమ్మలేదంటూ అమాయకులపై భూకబ్జాదారుడు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితులకు , భూకబ్జాదారునికి మధ్య జరుగుతున్న వాదోపవాదాలు బయటికి పొక్కడం తో బాధితుల పక్షాన వాస్తవాలు రాసి వెలుగులోకి తెచ్చిన విలేకరులకు నోటీసులా అంటూ ధ్వజమెత్తారు.జర్నలిస్టుల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.జర్నలిస్టులు నిర్భయంగా అవినీతిని వెలికి తీయాలని సూచించారు.పత్రికా స్వేచకు ఆటంకం కలిగించరాదని అన్నారు.కలానికి సంకెళ్లు వేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీసం మహిళలు అని చూడకుండా వారిపై అసభ్య పదజాలం వాడటం సిగ్గుచేటన్నారు.అగ్రకుల అహంకారంతో గ్రామంలో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే బాగుండదని అన్నారు.

# కుకునూరుపల్లి శ్రీరేణుక ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పునర్నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శనివారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించి ఎల్లమ్మ తల్లి ప్రతిమను . అందజేశారు.దర్శనానంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.ప్రతి ఒక్కరు మన సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని కోరారు.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.బిఆర్ఎస్ హాయంలో ఈఎల్లమ్మ దేవాలయానికి 20 లక్షలు మంజూరు చెయ్యడం జరిగిందని ఈసందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం గౌడ కులస్తుల అభ్యున్నతి ఎంతో కృషి చేసిందని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తుల అభ్యున్నతి విస్మరిస్తుందని అన్నారు.కేసిఆర్ లేని లోటు రాష్ట్రంలోస్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు.



అనంతరం గౌడ సంఘం సభ్యులతో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్ ,ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్ , కొండపాక పిఎసిఎస్ చైర్మెన్ పి అమరేందర్ ,కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ,మాజీ సర్పంచులు పూలోజి కిరణ్ కుమార్ , బచ్చలి మహిపాల్ ,రెడ్డమైన కనకయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లం అయిలయ్య ,గౌటి సంపత్, కొంతం రాజు ,గౌడ సంఘం తదితరులు ఉన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జడ్జి ప్రత్యేక పూజలు



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం ప్రిన్సిపల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి. రేవతి దంపతులు సందర్శించారు. వీరికి ఆలయ ట్రస్ట్ చైర్మన్ వరయోగుల మురళీధర్ స్వామి, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు కలిసి జడ్జి దంపతులను శాలువాతో సన్మానించగా, అర్చకులు నాగార్జున స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అనంతస్వామి, కోశాధికారి మంతెన శ్రీనివాస్ స్వామి, డైరెక్టర్ బత్తుల శంకర్ బాబు, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేడు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో నేడు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు, వెంకటేశ్వర స్వామి హెూమం, 10:30 గంటలకు శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గం ఎన్నిక



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గాన్ని మండల క్రమశిక్షణ కమిటీ సభ్యులు మల్లికార్జున్ పాటిల్, సుధీర్ పాటిల్, సిద్దన్న పటేల్, బస్వరాజ్ పటేల్, సుభాష్ పాటిల్, కేదరినాథ్ పటేల్ ఆధ్వర్యంలో శనివారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మండల వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ అధ్యక్షుడిగా రాయికోడ్ గ్రామంకు చెందిన గండ్ల శివకుమార్, అధ్యక్షుడిగా పి.సంగమేశ్వర్ పాటిల్ (మహ్మదాపూర్), ఉపాధ్యక్షుడిగా రొడ్డ శ్రీనివాస్ (చెర్ల రాయిపల్లి),ప్రధాన కార్యదర్శి గా ఎం.సంగమేశ్వర్(పంపాడ్), కార్యదర్శిగా ఎం.సంగయ్య స్వామి(ధర్మపూర్),కోశాధికారిగా బస్ లింగప్పా(పిప్పడ్ పల్లి), మండల యూత్ అధ్యక్షుడిగా మొట్ల కుంట సంగమేశ్వర్(రాయికోడ్), ప్రధాన కార్యదర్శిగా షెట్కార్ రాజు(నల్లంపల్లి), మండల ధార్మిక ప్రచార కమిటీ అధ్యక్షుడిగా బిరాద్దార్ హన్మంత్ రావు పటేల్(ధర్మపూర్),కార్యదర్శిగా హరి నేత్రయ్యస్వామి(సిరూర్),ఉప కార్యదర్శిగా ఏ.బస్వరాజ్(ఇటికేపల్లి) ను ఎన్నుకున్నారు. ఈయొక్క కార్యక్రమంలో వివిధ గ్రామాల వీరశైవ లింగాయత్ సమాజం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

**– కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్నను వినతిపత్రం అందజేసిన ఎంపీ రఘునందన్ రావు**



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న శనివారం మెదక్ పార్లమెంట్ పర్యటనలో భాగంగా పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని సన్మానించి, నియోజకవర్గంలోని ముఖ్యమైన రైల్వే అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రాలను సమర్పించారు. ఎంఐజి కాలనీ, తెల్లాపూర్ సాయిబాబా ఆలయం మధ్య ఉన్న ప్రస్తుత రైల్వే అండర్ బ్రిడ్జ్ పరిస్థితి పూడికతో నిండిపోయి, అనేక సమస్యలకు దారి తీస్తోందని, దీనిని తక్షణంగా పరిశీలించి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న దీనిని దృష్టిలో ఉంచుకొని, అదనపు ఆర్ యుబి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇది రహదారి రాకపోకల రద్దీని తగ్గించగలదని వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్ తూర్పు భాగంలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ద్వారా ప్రజలకు చక్కటి సేవలు అందుతున్నప్పటికీ, పశ్చిమ భాగం ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో ఇటువంటి సదుపాయాలు లేవని తెలిపారు. ఈ లోపాన్ని పూరించేందుకు 508 ఎకరాల భూమిని ఈదుల నాగులపల్లి గ్రామంలో రైల్వే టెర్మినల్ కోసం ఇప్పటికే కేటాయించామని గుర్తుచేశారు. కొల్లూరు, వెలిమెల మధ్య నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు గత కొంతకాలంగా నిలకడ లేకుండా సాగుతున్నాయని, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ పనులను వేగవంతం చేయాల్సిందిగా కేంద్ర సహాయమంత్రిని ఎంపీ రఘునందన్ రావు కోరారు. అదేవిధంగా కేంద్ర సహాయ మంత్రి సోమన్నను పట్టభద్రులు ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో



సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రాంబాబు గౌడ్, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పదవి విరమణ...

## ఆయన చేసిన సేవలను కొనియాడిన ప్రజా ప్రతినిధులు అధికారులు

**: టి జి ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో గా పని చేస్తున్న తొట్ల శ్రీనివాస్ ఉద్యోగ విరమణ వేడుకలను శనివారం మారేపల్లి వేదిక గార్డెన్స్ లో మండలంలోని అన్ని కార్యాలయ అధికారులు, ఉద్యోగస్తులు పాల్గొని ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి కాబట్టి ఇన్ని రోజులు సమాజం కోసం పని చేసి వేర్వేరు ప్రాంతాలలో ఉంటూ కుటుంబానికి దూరంగా ఉండి కూడా పనిచేసి ఎంతో గొప్ప పేరు తెచ్చుకొని చిరస్థాయిలో నిలిచారని ఆమె పేర్కొన్నారు. ఇక నుండి కుటుంబానికి సమయం ఇస్తూ వారితో సుఖ సంతోషాలతో గడపాలని ఆయురారోగ్యాలు ఎప్పుడూ ఉండాలని, చేసిన సేవ కలకాలం ప్రతి మండలం లో ప్రతి గ్రామం లో నిలిచి ఉంటుంది ఆమె ప్రసంగించారు. కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ ఎంపీడీవో తొట్ల శ్రీనివాస్ కార్యాచరణలో గాని వ్యక్తిగతంగా గాని అందరితో చాలా కలుపుగోలుగా ఉండేవాడని మండలంలో చేసే ప్రతి పనిలో



తమకు ఎంతో సహాయకంగా ఉండేవారని ఇప్పుడు తమను విడిచి వీడ్కోలు తీసుకుంటున్నందుకు బాధగా ఉన్న ఉద్యోగరీత్యా అది తప్పదని ఆయన ప్రసంగించారు . పడమటి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పూల వర్షం యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన ఎంపీడీవో శ్రీనివాస్ కుటుంబ సభ్యులందరిపై పూలు జల్లి ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సాయిబాబా జెడ్పి అడిషనల్ సీఈవో స్వప్న. పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్ నరసమ్మ రజిని.సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నరసింహారెడ్డి, వెంకటేశం గౌడ్. నర్సింలు. మల్లారెడ్డి. జగదీష్. అనిల్. మండల పాత్రికేయులు, అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొని ఘనంగా వీడ్కోలు తెలియజేశారు.

# ఉత్తంకుమార్ రెడ్డికి జ్ఞానము ఉందో లేదో తెలియడం లేదు

***–కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం లేదన్న ఉత్తమ్ కు రాఘవాపూర్ చెరువులో నీళ్లు కనబడటం లేదా : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు***

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి జ్ఞానం ఉందో లేదో తెలియడం లేదని, కాళేశ్వరం తో ఒక ఎకరం పారలేదని ఆయన అంటున్నారని, కాళేశ్వరం లో భాగంగా నిర్మించిన రంగనాయక సాగర్ నుండి సిద్దిపేట ప్రాంత పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. శనివారం మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయంలో అమ్మవారి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను గోసపుచ్చుకుంటున్నాడని, కేసీఆర్ లేని లోటు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రేవంత్ పాలనలో భూముల రేట్లు చాలా తగ్గాయని, రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కొంతమంది మూరు లు హైదరాబాదులో ఉండి కన్నులు ఉండి కనలేని, చెవులు ఉండి వినలేని వాళ్లు కాళేశ్వరం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు ఏం తింటున్నారో అర్థం కావడం లేదని, ప్రజలకు అన్ని విషయాలు తెలుసని అన్నారు. యాసంగి పంట అయి-ఽపోయినంక కూడా చెరువు నిండుగా ఉండడం, కేసీఆర్ చేసిన కృషి కి నిదర్శనం అని అన్నారు. కేసీఆర్ హయాంలో వెయ్యి కోట్లతో గంగపుత్రుల అభివృద్ధి జరిగిందని, గంగపుత్రులకు, ముదిరాజులకు ఈ ప్రభుత్వం రూపాయి



సహాయం చేయలేదని అన్నారు. కేసీఆర్ బతుకుదెరువు చూపిస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో చెరువుల్లో చాప పిల్లలు పోయడం లేదని, కేసీఆర్ ఉన్నప్పుడు సకాలంలో రైతు బంధు పడితే, రేవంత్ రెడ్డి వానకాలం ఎగ్గొట్టి, యాసంగి రైతుబంధు ఇచ్చాడని, రుణమాఫీ కూడా పావుల మందికైనా మందికి కాలేదని అన్నారు. రైతు బీమా బందు పెట్టాడని,చనిపోయిన రైతులకు రైతు బీమా ఇవ్వడం లేదని, బూతులు తిట్టడం తప్ప ఒక్క పనికొచ్చే పని ఈ ముఖ్యమంత్రి చేశాడా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు, మాజీ జడ్పీటీసీ శ్రీహరి గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

**– మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీశ్ రావు**



కోహెడ మేజర్ న్యూస్:రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబీకులను పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీశ్ రావు,హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గత నెల 27 వ తేదీన కోహెడ మండలం బస్వాపూర్ లో రాంపూర్ క్రాసింగ్ వద్ద ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం సారయ్య బండోజు గణేష్ మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున 5 లక్షల రూపాయల చెక్కులను బస్వాపూర్ లోని వారి ఇట్టివద్దకు వెళ్లి మాజీ మంత్రి హరీశ్ రావు,హుస్నాబాద్ మాజీ ఏమ్మెల్యే సతీష్ కుమార్ తో కలసి వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కుటుంబపెద్దని కోల్పోవడం బాధాకరమని వారి మృతి తీరని లోటు అని వారి కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీలు జెడ్పిటిసిలు మాజీ జిల్లా నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటీసీలు మండల నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు సోషల్ మీడియా నాయకులు విద్యార్థి నాయకులు అనుబంధ సంఘాల నాయకులు గ్రామస్తులు బి ఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల,నోటు పుస్తకాల పంపిణీ

**– మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య**



కోహెడ మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంను మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య ప్రారంభించారు,పాఠశాలల పునః ప్రారంభానికంటే ముందుగానే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ మండల విద్యాధికారి ఆర్.పద్మయ్య మాట్లాడుతూ యూనిఫామ్స్,పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాల పంపిణీ జూన్ 5వ తేదీ లోపు పూర్తి కావాలని,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం వచ్చి పాఠ్యపుస్తకాలను నోట్ పుస్తకాలను తీసుకువెళ్లి, సురక్షితంగా భద్రపరిచి, విద్యార్థులకు పాఠశాలలు తెరిచిన వెంటనే అందజేయాలని ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఎంఆర్సి సిబ్బంది,సిఆర్పిలు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

## : పోలీస్ కమిషనర్ అనురాధ

◆ ఎలాంటి సమస్యలకైనా అండగా ఉంటాం ◆ పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు ◆ ఉద్యోగ విరమణ వృత్తికే....వ్యక్తిత్వానికి కాదు ◆ పదవి విరమణ చేసిన... పోలీస్ అధికారుల సేవలు మరువలేనివి ◆ అంకిత భావంతో పని చేసి మన్ననలను పొందారు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన కత్తి సాయిలు, శిమ్ముల శంకర్ రెడ్డి, పాటిబండ్ల రాంబాబు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను శనివారం రోజున కమీషనర్ కార్యాలయంలో సిపి అనురాధ వారిని అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం







జరుగుతుందన్నారు. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. " పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని అన్నారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కోర్టు మానిటర్ ఎస్ఐ రాజేష్ , రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని కారస్ గుత్తి గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆసుపత్రి వైద్యులతో మరియు సిబ్బందులతో మాట్లాడుతూ కరస్ గుత్తి గ్రామం చుట్టూ పక్కల చాలా తండాలు ఉన్నాయని అమాయకమైన పేద ప్రజలు ఆసుపత్రికి వస్తారని వారికి సరైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు ఆసుపత్రి





వైద్యులు మరియు సిబ్బంది అందరూ తప్పకుండా వారి డ్యూటీ సక్రమంగా నిర్వహించాలని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఆసుపత్రి యొక్క రిజిస్టర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి చెక్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట గంగా రెడ్డి, సచిన్ పాటిల్, ఎస్టీ సేల్ నాయకులు నారాయణ జాదవ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, రహీం, పండరి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన టీజీ జీవీబి బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని టిజిజివిబి బ్యాంకు విజయ్ కుమార్ శేట్కర్ గారి కాంప్లెక్స్ నుండి ఇప్పుడు ఆంధ్రా బ్యాంక్ గాల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం పక్కన మార్చిన



సందర్భంగా టి జి జి వి బి బ్యాంకు కొరకు ఏర్పాటు చేసిన నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బసి రెడ్డి, రాహుల్ రెడ్డి, సంగన్న న్యాయవాది, శ్రీకాంత్ రెడ్డి, బి.రాజు బ్యాంక్ మానేజర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం – పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం నాడు లబ్ధిదారులకు అందజేసిన సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్. సదాశివపేట మండలానికి చెందిన 22 మందికి, పట్టణానికి చెందిన 12 మందికి, 9 లక్షల 6 వేల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు సదాశివపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, పట్టణ పార్టీ కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం మాట్లాడుతూ అహర్నిశలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పేదలకు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే నా దృష్టికి తీసుకువచ్చిన అందరికి కూడా గత పది సంవత్సరాల నుంచి అహర్నిశలు కృషి చేస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులను పంపిస్తున్నారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే శాసనసభ్యులు చింత ప్రభాకర్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అల్లం లలిత, మాజీ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, శమీ, నసీర్, మోబిన్, జున్ను, కళింపటేల్, మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, సిద్దన్న, మానీక్, నరేష్ గౌడ్, రాములు, నాయకులు నాగేష్, రవి, గణేష్, సాయి, వాదోని శేఖర్, రాధాకృష్ణ, ప్రసాద్ గౌడ్, నాగుల విజయ్, బరాడి శివ, ప్రశాంత్, రవి, నారాయణ, రమేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి 60 లక్షల రూపాయలతో

## మురుగునీటి కాలువకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో ఒక కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ డీజీఎం శివకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

## : డీఎస్పీ సత్తయ్య గౌడ్

– శాంతి కమిటీ సమావేశంలో పోలీసుల హెచ్చరిక





సంగారెడ్డి, మేజర్ న్యూస్.... సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ సత్తయ్య గౌడ్ హెచ్చరించారు. శనివారం సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బక్రీద్ పండుగను ప్రశాంతంగా, సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని సూచించిన డీఎస్పీ, "కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలి. సమాజంలో శాంతిభద్రతలు కాపాడటం మనందరి బాధ్యత. సోషల్ మీడియాలో అసత్య సమాచారం, రూమర్లు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఐ రమేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, వివిధ మతాలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సంఘాల నేతలు కూడా సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

**-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి -మహిళల భద్రతపై అవగాహన సదస్సు -షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్**




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇధిస్తాము, అది ఇస్తాము, కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయని అపరిచితుల వ్యక్తుల మాటలు, ఫోన్ కాల్స్ నమ్మవద్దని సిద్దిపేట సిటీ బృందం ఏఎస్ఐ కిషన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామ శివారులో ఉపాధి కార్మికులతో, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మహిళలకు మహిళల రక్షణ కు ఉన్న చట్టాలు, షీ టీం నిర్వహిస్తున్న విధుల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చు అనే అంశాలు, ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఫోక్స్, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్తు అంతా మంచిగా ఉంటుందన్నారు మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం అని అన్నారు మహిళల భద్రత ముఖ్య బాధ్యత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా స్కూలుకు వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు సామాజిక రుక్మతుల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని సెల్ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు ఒంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుందని మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడితే నా వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీ టీం నంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, రాకేష్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో శనివారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గనికి నూతనంగా 30 బస్సులు మంజూరు కాగా అందులో శనివారం 1.కారాస్ గుత్తి నుండి పటాన్ చేరు వరకు 2.నారాయణఖేడ్ నుండి కంగ్టి వరకు ప్రజల కోరిక మేరకు రాత్రి 7 గంటలకు నైట్ఔట్ బస్ ఏర్పాటు చేయడం జరిగింది 3.నారాయణఖేడ్ నుండి జహీరాబాద్ వరకు వెళ్ళే బస్సులను శనివారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ప్రారంభించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గనికి బస్సులు అవసరమని ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా ఉందనీ తెలంగాణ శాఖ మంత్రి పొన్నాం ప్రభాకర్ ని అడగగానే వారు సనుకూలంగా స్పందించి నూతనంగా 30 బస్సులను నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంజూరు చేయడం జరిగింది ఇంకా అదనంగా 10 బస్సులను మంత్రికి అడగగా వాటిని కూడా త్వరలోనే మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందనీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కంగ్టి మండల ప్రజల కోరిక మేరకు హైదరాబాద్ నుండి వచ్చే ప్రయాణికులకు రాత్రి సమయంలో బస్సు లేకపోవడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కంగ్టి మండల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వారు నారాయణఖేడ్ నుండి కంగ్టి వరకు రాత్రి 7 గంటలకు నైట్ఔట్ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పి%శీ%చమని దాని వలన ఆర్టీసీ కూడా ఆదాయం పెరిగిందని వారు అన్నారూ నగల్ గిద్ద మండల పరిధిలో అనేక తండలు మరియు గ్రామలు ఉన్నాయని వారు ఎక్కువగా హైదరాబాద్ పట్టణానికి వెళతారు కావున మండల ప్రజల కోరిక మేరకు బస్సును ఏర్పాటు చేయడం జరిగింది అని ఎమ్మెల్యే అన్నారు గత 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం రోడ్ల పై గుంతలను కూడా పూడ్చలేదని దాని వలన గ్రామాలలోని రోడ్లు పూర్తిగా పాడయ్యాయని దానివలన ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు నడపడినికి భయపడుతున్నారని కానీ ఎట్టి పరిస్థితుల్లో బస్సులను నడపాలని ప్రజలకు మరియు ప్రయాణికులకు ఆర్టీసీ సేవలను అందించాలని ఆర్టీసీ సిబ్బందులకు సూచించడం జరిగింది ప్రజలు కూడా సేవలను ఉపయోగించుకోవాలని ఆర్టీసీ లో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ఏదైనా అనుకోని పరిస్థితులల్లో ఏదైనా ప్రమాదం జరిగితే కూడా ప్రభుత్వం ద్వారా సహాయం ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు

అనంతరం ఎమ్మెల్యే నారాయణఖేడ్ పట్టణం నుండి కారస్ గుత్తి వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బస్సును గ్రామ మరియు మండల ప్రజలతో కలిసి ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్, దారం శంకర్ సెట్ ఆర్టీసీ డిపో మేనేజర్ మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి, రామ కృష్ణ, ముంతాజ్ సెట్, మాజీ కౌన్సిలర్లు హనమ0డ్లు, మజీద్ ఎస్టి సెల్ నాయకులు నారాయణ

జాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ బి.రాజు శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పవన్, ప్రభాకర్ రెడ్డి, విఠల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్లు, గంగా రెడ్డి, సచిన్ పాటిల్ అంబ్రేష్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి తదితర ముక్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో పదవి విరమణ

**- శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి**

**అంగన్వాడి సూపర్వైజర్ విమల**



కొండాపూర్ మెజర్ న్యూస్: కొండాపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో గా పని చేస్తున్న శ్రీనివాస్ ఉద్యోగ విరమణ వేడుకలను శనివారం మారేపల్లి వేదిక గార్డెన్స్ లో మండలంలోని ఆమె మాట్లాడుతూప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి కాబట్టి ఇన్ని రోజులు సమాజం కోసం పని చేసి వేర్వేరు ప్రాంతాలలో ఉంటూ కుటుంబానికి దూరంగా ఉండి కూడా పనిచేసి ఎంతో గొప్ప పేరు తెచ్చుకొని చిరస్థాయిలో నిలిచారని ఆమె పేర్కొన్నారు. ఇక నుండి కుటుంబానికి సమయం ఇస్తూ వారితో సుఖ సంతోషాలతో గడపాలని ఆయురారోగ్యాలు ఎప్పుడూ ఉండాలని, చేసిన సేవ కలకాలం ప్రతి మండలం లో ప్రతి గ్రామం లో నిలిచి ఉంటుంది ఆమె ప్రసంగించారు. లికొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ... ఎంపీడీవో శ్రీనివాస్ కార్యాచరణలో గాని వ్యక్తిగతంగా గాని అందరితో చాలా కలుపుగోలుగా ఉండేవాడని అన్నారు ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులకు ఆనందంగా గడపాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అనసూయ. భ్రమరాంబ. సుశీల. మార్తమ్మ. మాలతి పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామము అనిత నాగేష్ గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గృహ ప్రవేశ కార్యక్రమానికి చింతా ప్రభాకర్ సంగారెడ్డి శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పూజా కార్యక్రమంలో పాల్గొని నగేష్ అనిత గార్లకు శుభాకాంక్షలు తెలిపారు కొండాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మరియు సంగారెడ్డి నియోజకవం-మునకు చెందిన నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పూజా కార్యక్రమంలో పాల్గొని అనిత నగేష్ గార్లకు శుభాకాంక్షలు తెలియజేసినారు నగేష్ చింతా ప్రభాకర్ కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించినారు. వారితోపాటు గృహప్రవేశమునకు హాజరైన వారిని కూడా సన్మానించి గృహప్రవేశమునకు వచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

# పచ్చిరొట్టే విత్తనాల పంపిణీనీ ప్రారంభించిన నాయకులులిఅదికారులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిమ్నపూర్ అగ్రోస్ రైతు సేవ కేద్రంలో శనివారం పచ్చి రొట్టె ఎరువుల పంపిణీ చేసిన మండల నాయకులు అఅదికారులు ప్రారంభించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి సారిక మాట్లాడుతూ మండలానికి వచ్చిన జనుము విత్తనాలు 80 క్వింటాళ్లు,200 బస్తాలు ఒక్క బ్యాగు 40 కేజీలు,ఒక్క బ్యాగు 2510 రూ..ధర అందుబాటులో ఉంటుందని రైతులకు తెలిపారు.అందుకు కావాల్సిన పత్రాలు రైతు ఆధార్ కార్డు,పట్టా పాస్ పుస్తకాల జీరాక్స్ ను ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు.ఇలాంటి సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలి ఆకాంక్షించారు. ఈయొక్క కార్యక్రమంలో నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ కాచుర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, కృష్ణ మాజీ ఎంపిటిసి పండరి నాయకులు శివకుమార్,మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండలం , పల్వట్ల గ్రామంలో, ఇందిరమ్మ ఇండ్లకు, శంకుస్థాపన



వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలోని పల్వట్ల గ్రామంలో, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశానుసారం ,ఇందిరమ్మ ఇండ్లకు శనివారం నాడు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వి ,వీరారెడ్డి, ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో అంజయ్య ,ఏ ఈ శివాని, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఎక్స్ సర్పంచ్ శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, మొదలగు పాల్గొన్నారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి–డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూన్,3వ తేదినుంచి జూన్,13వ తేదివరకు జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను ప్రశాంతంగా,సజావుగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని డి.ఆర్.ఓ. ఛాంబర్‌లో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని పరీక్షల ఏర్పాట్లను సమీక్షించారు. జూన్,3వ తేదినుంచి 13వ తేదివరకు జరుగనున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకుగాను జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు మొత్తం 10,572 మంది విద్యార్థులు హాజరు కానున్నరని,ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30 గంటలనుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు జరుగుతాయని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలపై నిఘా ఉంచాలని,రూట్ ఆఫీసర్ వాహనాలకు అవసరమైన సంఖ్యలో ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రాలచుట్టూ 144 సెక్షన్‌ను అమలు చేయాలని,సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసి వేయించాలన్నారు. ట్రాఫిక్ పోలీసులు ప్రశ్నాపత్రాల డెలివరీ,విద్యార్థుల రాకపోకలకు ఏలాంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్‌ను సజావుగా సాగేలా చూడాలన్నారు. విద్యార్థులకోసం ఆర్టీసి వారు ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖవారు వైద్య సామాగ్రి,ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అన్ని కేంద్రాల్లో ఉంచాలని,విద్యుత్ అధికారులు,విద్యుత్‌కు ఏలాంటి అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. పరీక్ష నిర్వాహణ పర్యవేక్షణకు రెవెన్యూ శాఖనుంచి నలుగురు సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగులను ఫ్లయింగ్ స్క్వాడ్‌లుగా నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులందరు పరీక్ష కేంద్రాలకు ఒక ముందే చేరుకోవాలని,ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ డి.సి.పి.లు రాందాస్ తేజావత్, ఎన్. భాస్కర్,డి.ఈ.ఈ. జహంగీర్,ఎం.సి.హెచ్.ఆర్.డి.హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ మేనేజర్ మహ్మద్ జహంగీర్,నాంపల్లి డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లుతోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 39 అధికార,పోలీస్ సిబ్బంది పదవి విరమణ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 39 మంది పోలీసు అధికార,సిబ్బంది శనివారం పదవి విరమణ చేశారు. ఈ మేరకు శనివారం బంజారహిల్స్ రోడ్ నెం.12లోని నగర పోలీస్ కమీషరేట్ హాల్‌లో ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షతన పదవి విరమణ కార్యక్రమం జరిగింది. శనివారం మొత్తం 39 మందిలో ఒకరు ఏ.సి.పి.,ఆర్.ఏ.–1,ఎస్.ఐ.లు 16 మంది,ఎ.ఎస్.ఐ.లు11,హెచ్.సి.లు8,ఎల్.జి.ఈ.–2లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా పదవి విరమణ చేసిన వారందరికి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవి విరమణ తర్వాత ఏవరుకూడా బాధతో వెళ్ళవద్దని,అందుకే మీకు పదవి విరమణ రోజునే అన్ని రకాల బెనిఫిట్స్ అందేవిధంగా ప్రయత్నిస్తున్నామన్నారు. పదవి విరమణ చేసిన వీరందరికి సహకరించిన వారి కుటుంబ సభ్యులందరికికూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు,ప్రతి నిత్యం మీరందరు కుటుంబంకోసం ఏదో ఒకటి చేస్తుండాలన్నారు. రిటైర్‌మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని,మిగిలిన శేష జీవితాన్ని మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ పరిమళ హానా నూతన్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి.ఎస్.చైతన్యకుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శంకర్‌రెడ్డితోపాటు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన జూపల్లి నర్సింగ్‌రావును సత్కరించిన నాంపల్లి జోన్ డిప్యూటీ ఈ.ఓ. వేంకటేశ్వర్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోర్డు సెకండరి ప్రభుత్వ పరీక్షల విభాగం హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన జూపల్లి నర్సింగ్‌రావు శనివారం రిటైర్ అయ్యారు. ఈ మేరకు గన్‌ఫౌండ్రి చిరాగ్‌లేన్‌లోగల స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేకంగా జూపల్లి నర్సింగ్‌రావునుకల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. జూపల్లి నర్సింగ్‌రావునుకల్సి సత్కరించిన వారిలో నాంపల్లి,గోల్కొండ జోన్‌ల డిప్యూటీ ఈ.వో. క్లర్క్‌లు మహ్మద్ నసీర్,ఏజాజ్ తదితరులు ఉన్నారు.

# ఢోలక్ కృష్ణ సతీమణి భారతికి చెక్కును అందజేసిన రాష్ట్ర కురుమ సంఘం నేతలు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సీనియర్ నాయకుడు,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు అవార్డు గ్రహీత,జియాగూడ ముద్దుబిడ్డ,సామాజీక,ధార్మిక వ్యక్తి ఢోలక్ కృష్ణ (73)ఆకాలంగా అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో శోచనీయమని, ఆయన అధ్యాత్మిక,సామాజీక భజన రంగానికి,కురుమ సంఘానికి,సామాజీక సేవ రంగానికి అందించిన సేవలు ఎంతో మర్చిపోలేనివని రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిబండారు నారాయణ,కార్యదర్శి కొలుపుల నరసింహ,జంట నగరాల కురుమ సంఘం అధ్యక్షులు ఎన్.వినోద్‌కుమార్,కె. బుచ్చయ్యలు పేర్కొన్నారు. శనివారం వారు జియాగూడ కురుమ బస్తీలోని ఢోలక్ కృష్ణ నివాసానికి విచ్చేసి,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు యెగ్గే మల్లేశం, ఆదేశాల మేరకు సంఘం తరపున అంత్యక్రియలకు రూ.25వేలు,దశ దిన కర్మకు రూ.50 వేల ఆర్థిక సహాయం చెక్కును డోలక్ కృష్ణ సతీమణి భారతికి,కొడుకులు ఉల్ఫే శ్రీనివాస్,ఉల్ఫే శ్రీధర్,కూతుళ్లు జి. ంగీత, జి. జ్యోతి, అల్లుళ్లు జి. వేంకటేష్, జి. సంతోష్, ఉల్ఫే శ్రీనివాసులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కొరే రాములు,దేవర మహేష్,డి. ఈశ్వరయ్య,దేవర శివశంకర్, గంగాల హనుమ ంతరావు,కాలే అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నందనవనంలో పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ , డిప్యూటీ కమిషనర్ సివా ఇస్లావత్ శానిటేషన్ డి ఈ నగేష్ నాయక్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోనీ నందనవనంలోసానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని నందనవనం మరియు ఇతర కాలనీలలో తిరుగుతూ ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ వర్షాకాలం లో ప్రబలే అంటూ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు కార్పొరేటర్ తెలిపారు. డివిజన్లో పరిధిలోని అన్ని కాలనీలలో కాలనీలలో సానిటైజేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాలు ఉంచుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు. నిత్యం కాలనీవాసులకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ అందరి సహకారంతో సీజనల్ వ్యాధులను దరిచేరకుండా ముంచటమే ఈ స్పెషల్ డ్రైవ్ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల కృ ఎష్ణ ,సతీష్ గౌడ్, మమత, మల్లేష్ గౌడ్ ,జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయ ఆలయాన్ని దర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని ఓల్డ్ మల్కాజిగిరి ఆంజనేయ స్వామి దేవాలయం వునః ప్రారంభం సందర్భంగా చేపట్టిన దేవతామూర్తుల విగ్రహాల ప్రతి ష్టాపన మహోత్సవంలో భాగంగా ఆలయ డెవలప్ మెంట్ కమిటీ ప్రతినిధుల ప్రత్యేక ఆహ్వానం మేరకు శనివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక వూజా కార్యక్రమానికి హజరైన ఆయనను, ఆలయ కమిటీ ప్రతినిధులు వూలమాల, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, ఆంజనేయ స్వామి దేవాలయం డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రతీ ఒక్కరూ ధుమపానంకు దూరంగా ఉండాలి : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,వివేకానంద నగర్ డివిజన్ ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ఆ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ వారి స్టాఫ్ తో పొగాకుకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూప్రతీ ఒక్కరూ ధుమపానంకు దూరంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా పొగాకు ఉత్పత్తులను తీసుకోవద్దన్నారు. పొగాకు తీసుకోవడంతో పలు రోగాలకు గురికావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ స్టాఫ్ డా.శ్రావణి కుమారి ( గైనకాలజిస్ట్ ), డా.ప్రభాకర్ ( రేడియాలజిస్ట్ ), డా. సాయి మనోజ్ రేడియాలజీ అంకాలజిస్ట్, సాయి బాబా సంయుక్తంగా ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నర్సింహా నాయుడు, పీ.ఎస్ రాజు, నర్సింహా రెడ్డి, ఏకాంబరం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వం లో వ్యవసాయనికి పెద్ద పీట

## : మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, తదితర అంశాలపై , వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి,ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ సంగారెడ్డి క్రాంతి వల్లూరు ,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహిం లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మంత్రి కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు.

మంత్రులు ఉమ్మడి జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ధాన్యం సేకరణ, వ్యవసాయ%శీ%,ఇందిరమ్మ ఇండ్లు,భూ భారతి చట్టం పై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్లు ఉమ్మడి జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు పై మంత్రులకు వివరించారు.ఈ



సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి అటవీ, పర్యావరణ,పర్యాటక దేవాదాయ ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలు అందాలన్నారు.తెలంగాణా రాష్టం దేశంలోనే ధాన్యం పండించడంలో మొదటిస్థానంలో ఉందన్నారు. రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిస్తున్నామన్నారు.ధాన్యం పండించడమే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సన్నారకు బోనస్ తో రైతులు పంటలు పండించడానికి మరింత ముందుకు వస్తున్నారు అన్నారు. కలెక్టర్ లే వెళ్లి నేరుగా రైతులను కలుస్తున్నారన్నారు.ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షలు రూపాయలు చెల్లిస్తున్నామని, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు అదనంగా 20% శాతం ఇండ్లు ఉందని కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో వ్యవసాయనికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ధరణితో లో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు.

రైతులకు ఎలాంటి ఎరువుల, విత్తనాల కొరత లేదని పూర్తి స్థాయి లో స్టాక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఉమ్మడి జిల్లాలో 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందన్నారుఅకాల వర్షం తో తడిసిన ధాన్యాన్ని కూడా కొంటాం అని రైతు కళ్ళం లో ఉన్న చివరి గింజ వరకూ సేకరిస్తాం అన్నారు.సమాజంలో ప్రజల జీవన విధానంలో మార్పు ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అరులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని,ప్రజా ప్రభుత్వం లో నూతన భూ భారతి చట్టం తీసుకొని రావడంతో రైతులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.భూ భారతి చట్టం తో రైతులు కార్యాలయ చుట్టూ ,కోర్టు ల చుట్టూ తిరిగే అవకాశం లేదన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి చెత్త నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు.తాగునీటి ఇబ్బందులు లేకుండా కరెంటు సమస్య రాకుండా చూడాలని అధికారం ఆదేశించారు.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేకుండ చుడలని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం లో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తిగా కొనుగోలు చేయాలని, పాఠశాలకు పున: ప్రారంభం లో పాఠశాలలు పరిశుభ్రం చేయాలని సరిపడా సిబ్బంది ఉన్నారా లేదా అని అధికారులు దృష్టి సారించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూలి ధాన్యం సేకరణ పై ఏప్రిల్ మాసం నుండి ప్రత్యేక కార్యాచరణను రెవెన్యూ సిబ్బందితో అమలు చేస్తున్న మన్నారుసంగారెడ్డి జిల్లాలో 218 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేశామనిఈ 218 ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఇప్పటికే 127 కేంద్రాల్లో దాన్యం సేకరణ పూర్తయిన తెలిపారు. ఇప్పటివరకు 250 కోట్ల రూపాయలు రైతులు అకౌంట్లో






జమ చేశామన్నారు.అనుకోకుండా వచ్చిన వర్షానికి కొంత ధాన్యం తడిసిందని తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు మాట్లాడి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో చాకచక్యంగా ఉంటూ నిర్మాణాలను పరిశీలిస్తున్నమన్నారు. నిర్మాణాలు ఎలాంటి సమస్యలు ఎత్తకుండా జాగ్రత్తగా తీసుకుంటున్నామని చెప్పారు.ప్రభుత్వ ప్రతిష్టాత్మక చట్టం భూభారతి కొండాపూర్ మండలంలో పూర్తిస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించామని ఇప్పటివరకు 1718 దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు.విత్తనాలు ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవచ్చు అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నామని విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూలి 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ రబీ సీజన్లో 2.90.414 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు చేసినట్లు గతంలో కంటే ఈ సీజన్లో సుమారు 29,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు. చేసామన్నారు.555.79 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపులు చేశామని

69,800 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని,236 కేంద్రాలు కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది సన్న వడ్లకు బోనస్ మంజూరు చేశామన్నారు.జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టేందుకు అగ్రికల్చర్, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో

టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగిందన్నారు నకిలీ విత్తనాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు సరిపడే అందుబాటులో పెట్టుకొని రైతు వేదికల వద్దకు రైతులను పిలిపించి టోకెన్ నెంబర్లు ద్వారా అంద చేసేలా చర్యలు తీసుకుంటూ రమ్మన్నారుమెదక్ జిల్లాలో వర్షాకాలం ప్రణాళికపటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో వైద్య ఆరోగ్యశాఖ, ద్వారా కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూలి రబీ సీజన్ లో జిల్లాలో 3 లక్షల మేట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా,419 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 03 లక్షల 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు.700 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు సిద్దిపేట జిల్లాకు మంజూరైన వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లో టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహిం, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ,ఆర్డీవోలు, పాల్గొన్నారు.

## ఎంపీడీవో పదవి విరమణ

### - హాజరైన టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఎంపీడీవో గా పని చేస్తున్న తొట్ల శ్రీనివాస్ ఉద్యోగ విరమణ వేడుకలను శనివారం మారేపల్లి వేదిక గార్డెన్స్ లో మండలంలోని అన్ని కార్యాలయ అధికారులు, ఉద్యోగస్తులు పాల్గొని ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి కాబట్టి ఇన్ని రోజులు సమాజం కోసం పని చేసి వేర్వేరు ప్రాంతాలలో ఉంటూ కుటుంబానికి దూరంగా ఉండి కూడా పనిచేసి ఎంతో గొప్ప పేరు తెచ్చుకొని చిరస్థాయిలో నిలిచారని ఆమె పేర్కొన్నారు. ఇక నుండి కుటుంబానికి సమయం ఇస్తూ వారితో సుఖ సంతోషాలతో గడపాలని ఆయురారోగ్యాలు ఎప్పుడూ ఉండాలని, చేసిన సేవ కలకాలం ప్రతి మండలం లో ప్రతి గ్రామం లో నిలిచి ఉంటుంది ఆమె ప్రసంగించారు. కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ... ఎంపీడీవో శ్రీనివాస్ కార్యాచరణలో గాని వ్యక్తిగతంగా గాని అందరితో చాలా కలుపుగోలుగా ఉండేవాడని మండలంలో చేసే ప్రతి పనిలో తమకు ఎంతో సహాయకంగా ఉండేవారని ఇప్పుడు తమను విడిచి వీడ్కోలు తీసుకుంటున్నందుకు బాధగా ఉన్న ఉద్యోగరీత్యా అది తప్పదని ఆయన ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నరసింహారెడ్డి, వెంకటేశం . శ్రీధర్ రెడ్డి పాత్రికేయులు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొని ఘనంగా వీడ్కోలు తెలియజేశారు.

## జూన్ 3 నుంచి జిల్లా వ్యాప్తంగా

### భూ భారతి రెవెన్యూ సదస్సులు

#### : కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....జూన్ 3 నుంచి జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికతో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శనివారం.కలెక్టర్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ... జూన్ 3 నుండి 20 వరకు జరిగే రెవెన్యూ సదస్సులపై పంచాయతీ సెక్రటరీలకు షెడ్యూల్ పంపడం జరిగిందని ఒకరోజు ముందుగానే సంబంధిత గ్రామంలో టామ్ టామ్ చేయించేలాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ముందుగా స్వీకరించిన దరఖాస్తులను సబ్జెక్టులవారిగా విభజించుకోవాలని తద్వారా వేగవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది సంబంధిత గ్రామాలకు వెళ్లి ప్రజల భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించాలన్నారు.ఆయా గ్రామాల భూ రికార్డులు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని తెలియజేశారు.నిర్దేశించుకున్న లక్షాలను నిర్ణీత సమయంలో గానే పూర్తి చేయాలన్నారు.